నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఫిబ్రవరి 28, 2025 | www.navatelangana.com

నవోదయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన



నవతెలంగాణ-గండీడ్
మండల కేంద్రంలో నవోదయ విద్యాలయం ఏర్పా టుకు గురువారం వరహ గిరిపల్లి సర్వేనెంబర్ 58లో స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ నవీన్, డిప్యూటీ తహసీల్దార్ మాధవి, ఆర్ఐ యాసిన్,సర్వేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనాధాశ్రమానికి ఉచిత బియ్యం పంపిణీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్
ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ వృక్ష శాస్త్ర విభాగం గురువారం బెస్ట్ ప్రాక్టీస్ లో భాగంగా ఏనుగొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడుతున్న సన్నిధి అనాధాశ్రమంలో అనాధ పిల్లలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల వైస్ ప్రిన్సిపాల్, వృక్ష శాస్త్ర విభాగాధిపతి అయిన అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ వృక్ష శాస్త్ర విభాగం బెస్ట్ ప్రాక్టీస్ లో భాగంగా "ఫిస్ట్ ఫుల్ ఆఫ్ రైస్"అనే నినాదంతో బియ్యం సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సేకరించిన బియ్యాన్ని, పండ్లను ఉచితంగా అనాధాశ్రమంలోని అనాధ పిల్లలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్. కే. సుధీర్, డాక్టర్. ఐ. శ్రీ వాణి,డాక్టర్.కే.శ్వేతారాణి,డాక్టర్.ఎస్.త్రివేణి సు కీర్తి పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎస్సై

నవతెలంగాణ నవాబ్ పేట
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ,శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని క్రీడలతోనే ఆరోగ్యంగా ఉంటామని ఎస్సై విక్రమ్ అన్నారు.గురువారం మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. యువత క్రీడలపై ఆసక్తి చూపాలనిన్నారు. యువత ఏదైనా సాధించాలంటే యుక్త వయసులోనే అని తమ యుక్తవయసులోనే ఏదైనా సాధించాలనె ఆలోచనలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఇప్పటూర్ మాజీ ఉపసర్పంచ్ రవి కిరణ్ ,గ్రామస్తులు బసవరాజ్ కృష్ణ ,తదితరులు ఉన్నారు.

రామేశ్వరంలో ప్రత్యేక అభిషేక పూజలు



- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-రాజాపూర్
రామేశ్వరంలో ప్రత్యేక అభిషేక పూజలు శ్రీనివాస్ నాయక్ దంపతులు నిర్వహించారు. సర్వం శివమయం సకలం శివమయం, సకల పాప విమోచనం కేవలం శివనామ స్మరణతోనే సాధ్యం అన్ని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు, బీజేపీ మోర్చ రాష్ట్ర ఎస్టి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ నియోజకవర్గం రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయ అర్చకులు శ్రీనివాస్ నాయక్ దంపతులకు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. సృష్టి స్థితి లయ కారుకుడైన దేవాది దేవుడైన శివుడిని పూజించడం పట్ల ప్రజల్లో సుఖసంతోషాలు చేకూరుతాయన్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణం



నవతెలంగాణ-నవాబ్ పేట
మండల కేంద్రంలో ఉన్న పెద్ద శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా పూజ అభిషేకం నిర్వహించి బుధవారం రాత్రి 7 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం జరిపించి రాత్రి 12 గంటలకు లింగోద్భవము జరిపించి ఆలయ ఆవరణలో గురువారం అన్నప్రసాద కార్యక్రమం (భోజనాలు) నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి ,సుధాకర్ చారి, కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరలు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన

నవతెలంగాణ- నవాబ్‌పేట
మండల పరిధిలోని దేపల్లె గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా దేపల్లె గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేసిన సందర్భంగా ఆ గ్రామంలో ఎంపిక చేసిన ఇందిరమ్మ లబ్ధిదారులకు గురువారం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా కట్టడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీడీఓ జయరాం నాయక్ డిప్యూటీ హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింహులు ముఖ్య అతిథితులుగా పాల్గొని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునవర్ అలి, గ్రామస్తులు, వెంకటేష్‌గౌడ్ ,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



నేడు సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

నవతెలంగాణ- వనపర్తి
సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా విస్తృత సమావేశం శుక్రవారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి సీపీఐ(ఎం) తెలంగాణ నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మన వనపర్తి జిల్లా అమరచింత వాసి జాన్ వెస్లీ ముఖ్య అతిథులుగా మొదటిసారిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పైన జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ కర్తవ్యాలను వివరిస్తారన్నారు.మతోన్మాదం లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవడం గురించి వివరిస్తారని తెలిపారు. రాష్ట్ర కమిటీ కర్తవ్యాలను వివరిస్తారన్నారు. రాబోయే కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాల రూపకల్పన చేసుకోబోతుందన్నారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లాలోని సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు తదితర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సమన్వయంతో సహాయక చర్యలు

- రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎస్ఎల్‌బీసీ క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
దేశంలోనీ నిష్ణాతులతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేపట్టనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సొరంగ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బీసీ క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంతరావు,తోకలిసి, పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు. రెండు మూడు నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగ పనులను ప్రారంభించడం తన యొక్క దృఢ సంకల్పం అని వివరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గాన్వేషణను ముమ్మరం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం, ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డీబీఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సొరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు ఆర్మీ ,నేవీ,ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్,బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ, కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, టిబియం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటికి తేవడం జరుగుతుందని, తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు,తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని,సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వాహణ శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్ కర్నూలు కలెక్టర్ బాధవత్ సంతోష్ జిల్లా, టి.ఎస్.ఎస్.పి.డి.సి. ఎల్.సి.యం.డిముషారాఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, జెపి కంపెనీ ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెనీ బేస్ క్యాంపులో సమీక్ష సమావేశం నిర్వహించారు.







ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ మహబూబ్ నగర్
మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు చేసుకోవాలని-జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె కలెక్టర్ కార్యాలయం లో మినీ సమావేశ మందిరం లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు.జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సరం పరీక్షలకు 22 483 మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నట్లు అధికారులు వివరించారుఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ 8916 మంది, ఒకేషనల్ 2006 మంది మొత్తం 10922 మంది,రెండవ సంవత్సరం జనరల్(రెగ్యులర్) 8226, ఒకేషనల్ (రెగ్యులర్) 1721 మంది విద్యార్థులు,మొత్తం 9947 మంది విద్యార్థులు, జనరల్ (ప్రైవేట్) 1459 మంది,ఒకేషనల్(ప్రైవేట్) 155 మంది మొత్తం 1614 మంది, రెండవ సంవత్సరం రెగ్యులర్, ఒకేషనల్ జనరల్,ప్రైవేట్ గా మొత్తం 11561 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు అధికారులు తెలిపారు.ఇంటర్ పరీక్షల కోసం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 14,తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో ఒకటి,తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో 2, ఉన్నత పాఠశాలల్లో 6,ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రం జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే మార్చి 5 నుండి 25 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని,సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల లో తాగునీరు,లైటింగ్,ఫర్నిచర్,ఫ్యాన్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నగర,పట్టణ ప్రాంతాలలో,మండలం లలో పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలనిమున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు . ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. . పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ ఫోన్ లు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,అదనపు ఎస్.పి.రాములు,అర్.డి. ఓ నవీన్,నగర కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిణి కౌసర్ జహాన్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, సమాచార, పోస్టల్,, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

చదువును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు అంధకారమే

- ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
చదువును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు అంధకారమే అవుతుందని పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం గురువారం మహబూబ్ నగర్ పట్టణం , అప్పన్నపల్లి లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కలిసి ఆయన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు తన సొంత నిధులతో మహబూబ్ నగర్ నియోజకవర్గంలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు 2డి 3డి యానిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందజేస్తున్నారని ఆయన చెప్పారు. పదవ తరగతి పరీక్షలకు సమయం చాలా తక్కువగా ఉందని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలని గౌరవ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు నిరంతరం కృషి చేస్తున్నారని అందుకే ప్రైవేటు పాఠశాలకు ధీటుగా, కార్పోరేట్ స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఎమ్మెల్యే గారు ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను తయారు చేయించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆయన ఉచితంగా అందిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిఎంఓ బాలు యాదవ్, మాజీ కౌన్సిలర్ రామాంజనేయులు, శివశంకర్, శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫౌసియా భాను, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి 14 రోజుల రిమాండ్



నవతెలంగాణ -ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణములో ఫిబ్రవరి 23వ తేదీన మధ్యాహ్నం పట్టణంలోని భార్గవినగర్ కాలనీలో పరిమళమనివర్ధన్ రెడ్డి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటిలో ఉన్న తాళం ఒక ఇనుప రాడుతూ విరగగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో ఉన్న దేవుని గదిలో ఉన్న స్టీల్ హుండీ గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లడం జరిగింది. హుండీలో 18 వేల రూపాయలు ఉన్నట్లు ఫిర్యాదుదారులు పరిమళ మని వర్ధన్ రెడ్డి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు విషయమై వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు సిఐ శివకుమార్ ,ఎస్ఐ నరేందర్ ప్రత్యేక టీం ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో ఫిబ్రవరి 25న ఆత్మకూరు పట్టణంలో బస్టాండ్ లో అనుమానాస్పదంగా తిరుగుతూ ఉన్న వ్యక్తిని పట్టుకుని విచారించగా తనిఖీ చేయగా అతని దగ్గర ఆత్మకూరు దొంగతనం చేసిన స్టీల్ హుండీ తోపాటు పదివేల రూపాయలు లభించినట్లు, తెలిపారు. విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడు బోల్లి కురుమూర్తి,(40), తండ్రి లేటు బుల్లి జమ్మన్న, బీసీ కాలనీ ఆత్మకూరు వాసిగా తెలిపారు.ఇట్టి వ్యక్తిని 25వ తేదీ రోజు వనపర్తి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా, మెజిస్ట్రేట్ నిందుతుడికి 14 రోజుల రిమాండు విధించినట్లు, సిఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు. ఇతనిపై అనేక కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదే నేరస్థుడు 2017 సంవత్సరంలో ఆత్మకూరు నుండి జూరాల వైపు వెళ్లే రోడ్డుపై ఒక వ్యక్తిని డబ్బు గురించి గొడవ పెట్టుకుని కొట్టినందుకు అతనికి అదే సంవత్సరంలో జనవరి నెలలో కేసు నమోదు అయిందని సిఆర్ 05/010, అండర్ సెక్షన్ 324 ఐపిసి, ఇట్టి కేసుతోపాటు అదే సంవత్సరంలో డబ్బుల గురించి ఒక వ్యక్తి తో గొడవపడి కొత్తగా అప్పుడు అతనికి కేసు నమోదు చేయబడ్డది ,క్రైమ్ నెంబర్ 52/2010, అండర్ సెక్షన్ 384 న నమోదు అయినట్లు తెలిపారు, 2011 సంవత్సరంలో ఒక వ్యక్తిని చెరువు కట్టపై బాగా మద్యం తాపి అతని కొట్టి అతని దగ్గర ఉన్న 72 వేలు తీసుకొని పోయినందుకు అతనిపై కొత్తకోట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది క్రైమ్ నెంబర్ 147/2011, అండర్ సెక్షన్ 394, ఐపీసీగా నమోదు అయిందన్నారు. మరల 2012 సంవత్సరంలో డబ్బుల గురించి ఒక వ్యక్తిని కొట్టి చంపినందుకు అతన్ని పై కేసు క్రైమ్ నెంబర్ 51/2012, అండర్ సెక్షన్ 302 ఐపిసి సెక్షన్ నమోదు కాబట్టి నది, శిక్ష పడకముందే 2013 సంవత్సరంలో ఒక ఆడ మనిషిని చంపి డబ్బులు తీసుకొని పోయినందుకు అతనిపై కొత్తకోటలో కేసు నమోదై ఉందన్నారు.ఇట్టి కేసు విషయమై కొత్తకోటలో పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది, కేసు 67/2013, అండర్ సెక్షన్ 302,379 ఐపిసి సెక్షన్ ప్రకారం నమోదు కాపరినది, 2014 లో 2012 కేసులో ఇతనికి జీవిత ఖైదు శిక్ష పడినది. ఇది కేసు విషయంలో హైకోర్టును ఆశ్రయించగా అట్టి కేసు తొమ్మిది నెలల క్రితం కొట్టివేయడం జరిగింది. దీనితో ఆత్మకూరు పట్టణానికి వచ్చి ఇంటి దగ్గర ఉంటూ మేస్త్రి పని చేసుకుంటూ జీవితం సాగించేవాడు, అయితే సంసారానికి డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అతడు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం దొంగతన విషయంలో కేసు 20/ 2025, అండర్ సెక్షన్ 331 (3), 305 బి.ఎన్.ఎస్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సేన్ రామ్ రామ్

జాతి గౌరవాన్ని కాపాడుకుందాం

- గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్



నవతెలంగాణ- నవాబ్ పేట
సేన్ రాం రాం మన తండాలలో మన గ్రామాలలో మన బంజారా జాతికి చెందిన అక్కలకు చెల్లెలకు అన్నలకు తమ్ముళ్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా చేతులెత్తి నమస్కరిస్తున్నాను,ఎందుకనగా రేపటి నుంచి హోలీ పండుగ సామాన్యంగా అందరు ఆడుతుంటారు.కానీ మన తాండాల నుంచి మన అక్కలు మన అవ్వలు ఎవరు కూడా కిరణం షాపుల ముందు లేదా షావుకారుల ముందు రోడ్డు మీద బండ్లు ఆపి అడుక్కోవడం జరుగు తుందన్నారు. అలా ఎవరు చేసినా మన జాతికే కించపరిచినట్టు ఉంటుంది కావున ప్రతి తాండాల నాయకులు యువకులు కార్యకర్తలు అందరూ కలిసి మన సాంప్రదాయం ప్రకారం మన తాండాలో మనమందరం కలిసి హోలీ పండుగను జరుపుకోవడానికి కృషి చేయాలి అని గిరిజన నాయకులు గుబ్బడి గుచ్చ తాండా లక్ష్మణ్ నాయక్ సూచించారు ఎవరు కూడా బయటికి వెళ్లి రోడ్లమీద కానీ పల్లెల్లో గాని ఎక్కడైనా హోలీ ఉసూల్లకు పోరాదని ఎవరైనా తెలియకుండా పోయినాచో వాళ్లకు మన తాండ నాయకులు తెలియపరచగలరని కోరుకుం టున్నానని తెలిపారు.జాతి గౌరవాన్ని కాపాడుకుందాం అని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శుక్రవారం | ఫిబ్రవరి 28, 2025 | www.navatelangana.com

ఆధార్ కార్డు బయోమెట్రిక్ ను నవీకరించుకోవాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ వనపర్తి

ఆధార్ కార్డు అన్ని సేవలకు కీలకమైనదిగా మారిం దని, ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డు కలిగి ఉండి, తమ వివరాలు, బయోమెట్రిక్‌ను నవీకరించుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో యు ఐ డి ఏ ఐ అసిస్టెంట్ మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు వెబ్ ఎక్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు,పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్ డేట్ తప్పనిసరి అని అన్నారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు. పుట్టిన శిశువు మొదలుకుని ఐదేళ్ల లోపు చిన్నారులందరికి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని సూచించారు. ఆధార్ కార్డులో చిన్న మార్పులకు నివాస ధృవపత్రం సరిపోతుందని, అయితే జన్మతేదీ సవరణకు తప్పనిసరిగా జన్మ ధృవపత్రం అవసరం అని స్పష్టం చేశారు. జన్మ ధృవపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లు మరియు ఆర్డీవో కు ఆదేశించారు. విద్యార్థులు అపార్ కార్డు కోసం నమోదు చేసుకునే ముందు, వారి ఆధార్ వివరాలు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్ ను అప్ డేట్ చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ,నీట్ వంటి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు. ఆధార్ నమోదు, అప్‌డేట్ కోసం మెగా క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ నవీకరణ ప్రక్రియకు సంబంధించి ఆధార్ సేవా కేంద్రాలకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ డిస్ట్రిక్ మేనేజర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, యుఐడీఏఐ అసిస్టెంట్ మేనేజర్ సత్యకళ, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఈడియం విజయ్ పాల్గొన్నారు.

దుప్పల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ భారతి టాలెంట్ స్కూల్లో గురువారం నాడు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు చెప్పారు.మధ్యాహ్నం ఏర్పాటుచేసిన సమావేశంలో కరస్పాండెంట్ ఖాజామైనద్దీన్ మాట్లాడుతూ...అన్ని రంగాల్లో ఎదగాలంటే చదువు ప్రత్యేకమన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం చిన్నారులు పలు సన్నివేశాలను నిర్వహించి అలరించారు.కార్యక్రమములో ఉపాధ్యాయ సిబ్బంది రజియా బేగం,సత్యావతి,మమత,సబిత,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి.. మహా అన్నదానం...



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గురువారం మధ్యాహ్నం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన శివ భక్తులు శివ మలధారులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో పూజారి కరుణాకరయ్య ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, మహా మంగళ హారతి, తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. 20 ఏళ్లుగా అన్నదానం నిర్వహిస్తున్న సోదరులు... మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు అలాగే శివ దీక్షాపరులకు కీర్తిశేషులు పిన్నంచర్ల గోవిందస్వామి కుమారులు గత 20 ఏళ్లుగా అన్నదానం చేస్తూ వస్తున్నారు. గురువారం జరిగిన ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు భాస్కర్, విజయలక్ష్మి దంపతులు, బంగారు ప్రకాష్, పరిమళ దంపతులు, బంగారు రవి, లావణ్య దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల్ల, పుల్గర్ చర్ల గ్రామాలలో మండల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా టిబి నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ మండల వైద్యాధికారి, డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాలలో రాష్ట్ర వైద్యశాఖ,జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గ్రామాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వ్యాధిగ్రస్తులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, బహిరంగ ప్రదేశాలలో దగ్గడం, ఉమ్మడం చేయరాదన్నారు. నాణ్యమైన పౌష్టికారం తీసుకుంటూ వైద్యుల సూచన మేరకు మందులు వాడితే క్షయను దూరం చేయవచ్చు అన్నారు. వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్, కరుణశ్రీ శ్వేత హెల్త్ సూపర్వైజర్ జాంగిర్ ,రాములు, ప్రవీణ్ ,రత్నం ,ధర్మ గోవింద ఏఎన్ఎంలు, శోభా, సునీత, సునంద ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అక్రమ కట్టడాలపై నిరసన శిబిరం



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం ఉదయం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అక్రమ కట్టడాల నిరసిస్తూ నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వనపర్తి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఇట్టి నిరసన కార్యక్రమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.పట్టణం మున్సిపాలిటీలోని బాబా కాలనీ టీ ఎన్జీవో భవనం పక్కల 20 ఫీట్ల రోడ్డు కు అడ్డంగా నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా దౌర్జన్యంగా మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు భూకబ్జాకు పాల్పడి రెండు షాపుల నిర్మాణం ఆపాలని. న్యాయబద్ధంగా చట్ట ప్రకారం మున్సిపల్ కమిషనర్ డీపీఓ. జిల్లా కలెక్టర్ గారికి.విన్నపించిన అక్రమ నిర్మాణం ఆపడం లేదు.ఆపడానికి ప్రయత్నించిన దౌర్జన్యంగా దాడికి పాల్గొంటున్నారు.అందుకు ప్రధానంగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ డపిఓ. నిర్లక్ష్య కారణమే తప్ప మరొకటి కాదన్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ పట్టణంలో అనేక వెంచర్లలో 10శాతం భూములను భూ కబ్జాదారులు ఇప్పటికే కబ్జా చేశారని అన్నారు.అందుకు సంబంధించి ఆర్.టి.ఐ ఆక్ట్ ప్రకారం అడిగిన కమిషనర్ స్పందించడం లేదు.వివరాలు ఇవ్వడం లేదన్నారు.అందుకు ఆత్మకూరు పట్టణ ప్రజలు. వ్యాపారస్తులు. యువకులు.మేధావులు. న్యాయవాదులు, అందరూ ఆలోచించాలని కోరారు ఈ భూకబ్జాదారులకు వ్యతిరేకంగా కలిసొచ్చే వామపక్ష పార్టీలు.లౌకిక శక్తులు .ప్రజాసంఘాలు.దళిత సంఘాలు .స్వచ్ఛందంగా కలిసి వచ్చి మద్దతునిస్తూ ఈ పోరాటాన్ని కొనసాగించడం కోసం సహకరించాలని కోరినారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు అబ్రహం.భాస్కర్ శ్యాంసుందర్, రవీందర్,. నరసింహశెట్టి,ఏఐవైఎఫ్‌జిల్లాకార్యదర్శి కుతుబ్. స్టాలిన్. విహార్.శేఖర్. రాంచందర్ ,లక్ష్మినారాయణ, సౌలు బాలస్వామి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కే గీత, కృష్ణవేణి, పద్మమాసమ్మ,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ దిమ్మె కూల్చివేత సరైంది కాదు

నవతెలంగాణ -పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రంలో ని అంబేద్కర్ పార్కులోని అంబేద్కర్ విగ్రహ దిమ్మె కూల్చివేయడం సరైనది కాదని అంబేద్కర్ మండల యువజన సంఘాలు అన్నారు. పెబ్బేరు మున్సి పాలిటీ పరిధిలో మున్సిపల్ నిధుల చేత మాజీ మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ పాలకవర్గం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి అంబేద్కర్ పార్కులో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి నూతన కాంస్య విగ్రహ ఏర్పాటుకు సన్నద్ధ మవుతున్న తరుణంలో అంబేద్కర్ విగ్రహ దిమ్మెను, శిలాఫలకాలను కూల్చివేస్తున్న సందర్భంలో అట్టి దుశ్చర్యను నిరసిస్తూ అట్టి కూల్చివేతలను ఆపివేయాలని మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు కి పెబ్బేరు పట్టణ మండల అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం సభ్యులు వినతి పత్రం అందించారు.

రూ.721 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

- 2న సీఎంతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- భయానకంగా ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటన
- రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్



నవతెలంగాణ- వనపర్తి

మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు చేపట్టబోతు న్నామని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచెత్తడంతో, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు. టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజూ సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు. వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారని, సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నారన్నారు. మొదటి సారి శాసనసభ్యులు అయినప్పటికీ నిత్యం ప్రజలతో ఉంటూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు. 14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు. మార్చి 2వ తేదీన రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలు చేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో, శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్, జూనియర్ కళాశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ.81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ పరిధిలో అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడ ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదువుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి చీర్ల చందర్ ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 2న..
సీఎం సభను పకడ్బందీ చర్యలు

నవతెలంగాణ- వనపర్తి

మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై గురువారం ఐ.డి. ఒ .సి సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని, పర్యటనను విజయ వంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి సంచిత్ గంగ్వార్, యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పీడీ డిఆర్డీఓ ఉమాదేవి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో కలసి స్థలం పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ- వనపర్తి

మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల పై గురువారం నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సభా స్థలాన్ని పరిశీలన చేశారు. కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో హెలిప్యాడ్ ఏర్పాట్లు, ముందు భాగంలో నిర్వహించనున్న ప్రజాపాలన - ప్రగతి బాట బహిరంగ సభకు చేయాల్సిన ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. వనపర్తి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వారి చేతుల మీదుగా జరిగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జాబ్ మేళా, నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయ వంతం చేసేందుకు పకడ్బందీగా ప్రణా ళికలు చేసుకోవాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఇటీవల వనపర్తి జిల్లా నుండి బదిలీ పై వెళ్లిన అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ప్రస్తుత ఇంచార్జి యాదయ్య, రోడ్లు భావనాల కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్యా నాయక్,ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పీ వేంకటేశ్వరరావు,సి.ఐ,ఎస్సై లు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులందజేత



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి ఆదేశాల మేరకు దుర్గమ్మ కు 60000, చాకలి సూరన్నకు 6000 ముఖ్యమంత్రి సహాయని చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

దొరికినట్టు దోచుకున్న బీఆర్ఎస్ : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మదనాపురం



పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దొరికినట్టు దోచేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనులుగా మిగిలారని దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. మదనాపురం మండలంలోని గోవింద హళ్లి,దంతనూరు,తిరుమలయ్య పల్లి, మదనాపురం ,నెల్విడి, కొన్నూరు గ్రామాలలో పలు ప్రభుత్వ భవనాలను, సీసీ రోడ్లు, డ్రైనేజీలు,హైమాస్ట్ లైట్లను ప్రారంభించి,పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వంఅమలు చేస్తుందన్నారు.రైతులకు రుణమాఫీ, భరోసా,ఉచిత బస్సు,ఉచిత కరెంట్, 500లకే సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లను ఏర్పాటు చేస్తూ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధుల పేరు చెప్పిన నాయకులు సాటి నేత అండదండలతో ప్రజల అభివృద్ధిని మరిచి స్వార్థ ఎదుగుదలకు,భజనపరులకు అండదండలుగా నిలిచారని ఎద్దేవా చేశారు.ప్రతి అభివృద్ధి పనిలో కమీషన్ తీసుకుంటూ, ఒకరి ఎదుగుదలకు తోడ్పడని నాయకులు అధికారం కోల్పోయాక ప్రజలను మభ్యపెడుతూ ఉండడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ సీనియర్ నాయకులు కొన్నూర్ శరత్ రెడ్డి,మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,మండల నాయకులు మహదేవన్ గౌడ్,వెంకటనారాయణ, నాగన్న యాదవ్,వడ్డే రాములు,తూము విజయ్,హనుమాన్ రావ్,కురుమన్న, శ్రీనివాసులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్,ఉప్పరి వెంకటన్న,రామకృష్ణ, శాంతన్న, కొండన్న, నాయకులు, పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

- రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్

నవ తెలంగాణ- వీపనగండ్ల



మైనార్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓ బెద్దుల కొత్వాల్ అన్నారు. మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో జామ మజీద్ గ్రామ కమిటీ, ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు, గ్రామ యువకులు పలువురు దాతల సహకారంతో నిర్మించిన జామ మసీదును తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓ బేదుల్ల కొత్వాల్ తో పాటు, మత పెద్దలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓ బెద్దుల కొత్వాల్ మాట్లాడుతూ, గతంలో కొన్నేళ్ల కిందట జామ మజీద్ నిర్మించుకోవడం, అది శిథిలావస్థకు చేరిపోవడంతో జామ మజీద్ గ్రామ కమిటీ నాయకులు, సభ్యులు పాత మజీదును తొలగించి అదే స్థానంలో తిరిగి కొత్తగా జామ మసీదును గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో మజీద్ నిర్మించుకోవడం అభినందనీయమని , కమిటీ సభ్యులను కొనియాడారు . నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. మైనార్టీల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం జమా మజీద్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి సర్దార్, జావిద్ చైర్మన్ ను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.జామ మజీద్ నిర్మాణం కోసం కృషిచేసిన గ్రామ కమిటీ సభ్యులను, నాయకులను పలువురు మత పెద్దలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జమ మజీద్ గ్రామ అధ్యక్షులు ఎండి సర్దార్ ప్రధాన కార్యదర్శి జావిద్, కోశాధికారి నహీం, గ్రామ జమమహీద్ , అమీర్ ఎండి గఫార్, ఎండి నజీమ్ ఎండి ముజీబ్ ఎండి అఖిల్, ఎండి రషీద్, ఎండి వసీం, ఎండి మాసం వివిధ గ్రామాల మైనార్టీ నాయకులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా న్యాయ సేవలధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వీ రజని

నవతెలంగాణ వనపర్తి



నేటి కాలంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు అర్జించాలనే మన అత్యాశను సైబర్ నేరగాళ్లు లాభా లుగా మార్చుకు ంటున్నారని, అత్యాశకు వెళ్లి అప రిచిత వెబ్సైట్లో లాగిన్ అయ్యి బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను పోగొట్టుకుంటున్నారని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి రజని అన్నారు. వనపర్తిలోని బాలుర మహాత్మ జ్యోతిబాపూలే వెల్ఫేర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి, ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో , విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలిపారు. చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం, పోక్సోయాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టంపై వివరించారు. పిల్లలు మొబైల్ లో వీడియో గేమ్స్ ఆడుతూ గుర్తుతెలియని లింక్స్ ను క్లిక్ చేయరాదని, అలా చేయడం వల్ల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుంటారని తెలిపారు. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని సూచించారు. పరీక్షల సమయం కావడంతో ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ లార్ఫ్స్ ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లకు స్వేచ్ఛనివ్వాలి '



నవ తెలంగాణ-వనపర్తి

సమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న బాలికల శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిని పటిష్టంగా అమలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లకు స్వేచ్ఛనివ్వాలని వనపర్తి డీసీఆర్బి డీఎస్పీ ఇంచార్జీ అదనపు ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనమంలో 'బేటి బచావో- బేటి పడావో' పథకం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని ఆశా వర్కర్స్ ,ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ కు మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జిల్లాలోని అంగన్వాడీ సూపర్వైజర్స్, ఆశా కార్యకర్తలకు అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారి ఆధ్వర్యంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బాలికల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని దానిని పెంచే విధంగా ప్రతి ఒక్కరూ అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు.కార్యక్రమంలో డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరమాల, జిల్లా సంక్షేమ అధికారి కె.సుధారాణి, షీ టీమ్ ఎస్సై, అంజద్, సూపర్‌డెంట్ అరుంధతి,సీడీపీఓస్,లక్ష్మమ్మ,బాలేశ్వరి, హజీరా,డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పరిమళ, సిహెచ్ఓ,జ్యోతి,డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, భాస్కర్, జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి,డీసీపీఓ రాంబాబు, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ శిరీష, షీటీం సిబ్బంది శ్రీనివాస్, పాల్గొన్నారు.

బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాలను విజయవంతం చేద్దాం

- జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్



నవతెలంగాణ-బిజినపల్లి

జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించనున్న జిల్లా బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో బీసీ కుల సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ కోరారు. మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో గురువారం బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అరవిందాచారితో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని రాజకీయంగా, సామాజికంగా బీసీలు చైతన్యం కావాలన్నారు. అవకాశాలు ఉన్న అవగాహన లేకపోవడంతో ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోని బీసీ కులాల ప్రజలు దుర్భరమైన జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ అవకాశాల్లో, రాజకీయంగా చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తే బీసీ కులాలకు న్యాయమైన వాటా దక్కుతుందన్నారు. తక్కువ జనాభా ఉన్న అగ్రవర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్ అమలు చేయడంతో అధిక శాతం ఉన్న బీసీ కులాలకు రిజర్వేషన్ ప్రక్రియలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల అమలులో, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడంతో జనాభా ఆధారంగా చేపటకపోతే బీసీ కులాలంతా ఐకమత్యంతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి అధిక సంఖ్య బీసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట బీసీ నాయకులు జి.శివ, వేముల సత్యం, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, కంపిండ్ల పెంటయ్య, అనెమోని శ్రీశైలం, యాదయ్య, సిద్దుల శివ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచిన కౌటిళ్య సైన్స్ రచనలు



నవతెలంగాణ-బిజినేపల్లి

తన రచనల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ అంశాల బోధనపై పఠనాసక్తిని పెంపొందించిన రచయిత డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ డాక్టర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరిలు కొనియాడారు. హైదారాబాద్‌లోని ఉన్నత విద్యాశాఖ కమిషనరేట్‌లో గురువారం సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాను శాలువాతో సన్మానించి అభినందించి మాట్లాడారు. బయో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉంటూనే పరిశోధనల పట్ల అభిరుచితో సైన్స్ డాట్ కమ్, సైన్స్ నేచర్, సైన్స్ వంటి పుస్తకాలను రచించి విద్యార్థుల్లో సైన్స్ బోధన పట్ల, సైన్స్ పరిశోధనల పట్ల అభిరుచిని కల్గించాడన్నారు. ప్రతాప్ కౌటిళ్యా రాసిన పుస్తకాలు సైన్స్‌ను సృజనాత్మకంగా బోధిస్తే వినూత్నమైన ఆవిష్కరణల దిశగా ఆలోచనలు విద్యార్థుల్లో రేకెత్తిస్తున్నాయన్నారు. సైన్స్‌లో మరిన్ని పుస్తకాలు రచించి రాబోయ్యే భవిష్యత్ తరాల వారికి నూతన ఆవిష్కరణ చేసేలా ఉపయోగపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి : జిల్లా అధ్యక్షుడు భరత్



నవతెలంగాణ-తాడూర్

మార్చి 10, 11, 12 తేదీలలో వేములవాడలో జరగనున్న డీహెచ్‌పీఎస్ రాష్ట్ర విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ నిధుల సాధన కోసం, అలాగే కుల వివక్షత అంటరానితనం నిర్మూలన కోసం దళితుల ఆత్మ గౌరవం కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం అలాగే జనాభా ప్రాతిపదికన ఎస్సీల రిజర్వేషన్ల పెంపుదల కోసం సామాజిక న్యాయం కోసం ఇతర దళితుల సమస్యల పరిష్కారం కోసం దళితులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పింఛన్లు అలాగే అంబేద్కర్ అభయహస్తం 12లక్షల సాధన కోసం ఇతర అనేక డిమాండ్ల సాధనకై జరుగుతున్న ఈ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు కే.వెంకటయ్య, నాయకులు లక్ష్మయ్య, బంగారయ్య, నాగరాజు, జక్కయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శివపార్వతుల రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలతో విద్యుత్ దీప కాంతులతో మామిడి ఆకులు, పూల తోరణాలతో రథం అందంగా రూపుదిద్దుతుంది. పురవీధుల గుండా రథోత్సవం ముందుకు సాగారు. చిన్నారుల కోలాటాలు, ఆటాపాటలతో పెంట్లవెల్లి అందాల రంగులను అద్దుకుంది.

సహకరించిన వారికి సన్మానం

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆలయంలో గురువారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నల్లవెల్లి ఈశ్వర్ అన్నదానం నిర్వహించారు. అనంతరం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు సహకరించిన పలువురు దాతలకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానం చేశారు.

అదేవిధంగా భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి దాతలు మరింత సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఎమ్మెల్యే భూమి పూజ

నవతెలంగాణ - బల్మూరు

అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల సమీపంలో నిర్మిస్తున్న శ్రీ ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమామహేశ్వర ప్రాజెక్టు సామర్థ్యం 2.5 టీఎంసీల నీరు సామర్థ్యంతో నిర్మాణం జరుగుతుందని, ఆయకట్టు 57,200 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు.

భూములు కోల్పోయే రైతులకు ఆందోళన అవసరం లేదని తగిన పరిహారం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ విజయభాస్కర్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డీఈ, ఏఈ, కాంట్రాక్టర్లు స్థానిక నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, గిరివర్ధన్ గౌడ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్స్.. విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్
- విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి



నవతెలంగాణ-తెలకపల్లి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారా సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌లు తక్షణమే విడుదల చేయాలని, విడుదల చేయకపోతే ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీస విద్యా శాఖ మంత్రిని కేటాయించలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బస్టు పట్టిపోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ జాతీయ నాయకులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్స్ మెచ్చార్జీలు నేటికీ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడతావున్న పట్టించుకున్న పరిస్థితి లేదని గురుకులాలు వందల సంఖ్యలో ఏర్పాటుచేసిన ఆ వసతి గృహాలలో సరైన సౌకర్యాలు కరువయ్యాయని సొంత భవనాలు లేక ఇరుకు గదుల్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. పురుగుల అన్నం, నీళ్ల సాంబార్‌తో విద్యార్థులు సతమతమవుతున్నారని నాణ్యమైన ఆహారం అందక స్థానిక ఉపాధ్యాయుల వేధింపులు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడం వలన నేడు విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షల తయారైందన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాల్సిందిగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ లేక చదువులను మధ్యలోనే ఆపేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల యొక్క దోపిడీ నిత్య కృతమవుతున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యా వ్యవస్థ పైన సరైన ప్రణాళిక తయారు చేసి విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా తిరుపతి, శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్, సహా కార్యదర్శులుగా చరణ్, శ్రీకాంత్ 12 మందితో కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

- కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ దగ్గరికి బీఆర్ఎస్ నాయకులు రాజకీయం లబ్ది కోసం వెళ్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి విమర్శించారు. సమస్య వచ్చినప్పుడు ప్రతిపక్షంగా సలహాల, సూచనలు ఇవ్వాలని ఆయన సూచించారు. కల్వకుర్తిలో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్టీలో ముఖ్య నాయకులు మాత్రమే వెళ్లి ఇవ్వొచ్చు మీ సలహాలు, హంగులు, ఆర్భటాలతో వెళ్లాల్సిన అవసరం ఏముంది. ఇప్పటికైనా మీరు ముందు ప్రభుత్వం పైన విమర్శలు మానుకొని సలహా సూచనలు చేయండి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితీగా ప్రయత్నిస్తోంది. ప్రాజెక్టుల నిర్మాణాల్లో, టన్నెల్ తవ్వకాల్లో ప్రమాదాలు, విపత్తులు సంభవించడం అప్పుడప్పుడు అనుకోకుండా జరుగుతూనే ఉంటవి, ఈ ఘటనను ఆసరాగా చేసుకొని బీఆర్ఎస్ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు రాలేదని కేటీఆర్ విమర్శించడం విడ్డురంగా ఉంది. ప్రభుత్వ మంత్రులు 24గంటలు అక్కడే ఉండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు, సీఎం రావడం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది అని ఉద్దేశంతో రావడం లేదు, ముఖ్యమంత్రి గారు ఈ సంఘటన పైన ఎప్పటికి అప్పుడు సమాచారం తెలుసుకుంటూనే ఉన్నాడు. టన్నెల్ వద్ద గత నాలుగు రోజులుగా పది ఏజెన్సీలు పనిచేస్తున్నాయి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, జియోలాజిక్ సర్వే ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆర్మీ, నేవీ మార్కోస్ కమాండోస్, ర్యాట్ హెూల్ మైనర్స్, నేషనల్ హైవే డిజాస్టర్ కార్పొరేషన్, హైడ్రా, ఇతర ప్రైవేటు కంపెనీలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి. కాళేశ్వరం టన్నెల్‌లో ఏడుగురు చనిపోయినప్పుడు, కరోనా సమయంలో శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్కేంద్రంలో తొమ్మిది మంది చనిపోయినప్పుడు మేము బీఆర్ఎస్ తరహాలో దిగజారుడు రాజకీయాలు చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాక మూడేళ్లలో కూలిపోవడంతోనే మేము విమర్శలు చేశాం. ఈ సమావేశంలో కాంగ్రెస్ కల్వకుర్తి టౌన్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, గణేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతిని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి, మహనీయుల స్ఫూర్తిగా రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాట యోధుడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్ల సహచరుడిగా భయమెరుగని ఉద్యమకారుల్లో ఒకడు చంద్రశేఖర్ ఆజాద్. షహీద్ భగత్ సింగ్‌కు ముఖ్య అనుచరుడుగా హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నిర్మాతగా భారతమాత నుదుట సింధూర మై, భారత చరిత్రకు ఎర్రసిరాగా మిగిలి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారు. చావుకు భయపడని వ్యక్తి శక్తి చంద్ర నిప్పుల గండ్ర గొడ్డలిలా మెరిశారు. ఉద్యమాల ఒగ్గు పాలు పోశారు. ఉరుములు మెరుపులు ఉదయించే సూర్యుని వెలుగు వెలిగారు. నౌ జవాన్‌కి కిరణమై నాడు కీర్తి కిసాన్‌లకు గలమై నరు హిందుస్థానికి హిమగిరి శిఖరం పైన సింగిడి అయినారు. శత్రువు చేతిలో మరణించక తనను తాను ఆత్మ అర్పణ చేసుకున్న అమరవీరుడుగా భారత ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడైనాడు చంద్రశేఖర్ ఆజాద్. భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించాలని అందుకోసం ఈ దేశం నుంచి బ్రిటిష్ వాళ్ళు తరిమివేయాలని కంకణం కట్టుకున్నటువంటి వీర పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్‌నీ పేరేమిటని అడిగితే ఆజాద్ అని, తండ్రి పేరు అడిగితే స్వాతంత్రం అని, మీ ఇల్లు ఎక్కడని అడిగితే జైలని సమాధానం చెప్పిన మహా పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్. చంద్రశేఖర్ ఆజాద్ 1928 సెప్టెంబర్‌లో భగత్ సింగ్, సుఖదేవ్ మొదలగు వారితో కలిసి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించాడు. నా చావు నా చేతుల్లోనే ఉంది. శత్రువుల చేతిలో చావనంటూ చిన్న నాడు చేసిన శపథం నిజం చేస్తూ పిస్తోలు తన కణతకు గురిపెట్టి పేల్చుకున్నాడు ఆజాద్. పోరాడిన తీరు భారతదేశ విప్లవ చరిత్రకు వన్నె తెచ్చిన ఘటన భారతీయ యువత ముందు నిలిచిన మహోన్నత ఉద్యమం ఆజాద్ పోరాడిన తీరు భారతదేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయింది. భారతీయ యువత ముందు నిలిచిన ఒక మహోజ్వల సమరం చంద్రశేఖర్ ఆజాద్ పోరాటయోధుడు చరిత్ర నిలిచింది. ఇది యువతకు స్ఫూర్తిదాయకం. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, రత్నశేఖర్, మహమూద, అశోక్ కుమార్, కుములయ్య, శ్రీకాంత్ రెడ్డి, ఊర్మిళ, విద్యార్థులు పాల్గొన్నారు.

కోనేరులో పడిన గురుకుల విద్యార్థి కోసం ఎన్‌డీఆర్ఎఫ్ బృందం రాక

- 100 ఫీట్ల మేర నీటిని బయటికి పంపినా కనిపించని విద్యార్థి ఆచూకీ
- కోనేరులోకి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందం
- రెండోరోజు కొనసాగానున్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలు







నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామ లింగేశ్వర స్వామి కోనేరులో జారిపడిన గురుకుల విద్యార్థి ఒమేష్ ఆచూకీ కోసం కోనేరులోని దాదాపు 100 ఫీట్ల నీటిని మోటార్ల సహాయంతో బయటికి తరలించిన విద్యార్థికి లభించకపోవడంతో అధికారులు ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సేవల అవసరం ఉన్నట్లు గుర్తించి జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు. గురువారం మధ్యాహ్నం సమయంలో ప్రత్యేక వాహనాల్లో 20 మందితో కూడిన ఎన్‌డీఆర్ఎఫ్ కేంద్రబలగాల రిస్క్యూటీమ్ కోనేరు వద్దకు చేరుకుంది. కోనేరు పరిస్థితులను తెలుసుకునేందుకు మొదటగా ఎన్‌డీఆర్ఎఫ్ టీమ్ ఒక సభ్యుడిని క్రేన్ సహాయంతో కోనేరులోకి పంపించారు. కోనేరులోకి వెళ్లిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యుడు గంటపాటు పరిస్థితులను గమనించడంతోపాటు ఒమేష్ మృతదేహం కోసం ఎంత వెతికినా జాడ కనిపించకపోవడంతో తిరిగి పైకి వచ్చారు. ఆ సభ్యుడు బృందం అధికారికి, సభ్యులకు అక్కడి పరిస్థితులను తెలియజేయడంతో రిస్క్యూ టీమ్ అధికారులు ఎన్‌డీఆర్ఎఫ్ బృందం మొదట వెళ్లిన సభ్యులతో పాటు మరో సభ్యుడిని, అక్కడ ఉన్న బురద నీటిలో ఉన్న ఓమేష్ మృతదేహం వెతికేందుకు క్రేన్ సహాయంతో మళ్లీ రెండోసారి దాదాపు 100 ఫీట్ల లోతులోకి వెళ్లి ఓమేష్ మృత దేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు 3గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులుకు కోనేరులో దాదాపు 4 -5 ఫీట్ల బురద ఉండడంతో వారు తీసుకెళ్లి సామాగ్రితో ఓమేష్ ఆచూకి కోసం శ్రమించారు. సాయంత్రం చీకటి పడడంతో కొద్దిసేపు లైట్ల వెలుతురులో గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోవడంతో ఎన్‌డీఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలను విరమించుకొని తిరిగి శుక్రవారం గాలింపు చర్యలు చేపట్టేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులు నిర్ణయించుకున్నారు. అనంతరం కోనేరులోకి దిగిన ఎన్‌డీఆర్ఎఫ్ సభ్యులు తమ సామాగ్రిని తాళ్ళ సాయంతో బయటకు పంపించి సభ్యులు సైతం క్రేన్ సాయంతో బయటకు వచ్చారు. తిరిగి ఓమేశ్ కోసం గాలింపు చర్యలు శుక్రవారం ఉదయం ప్రారంభించనునట్లు వారు తెలిపారు. సహాయక చర్యలను సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తితో పాటు స్థానిక నాయకులు యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, ఆలయ చైర్మన్ సందీప్ రెడ్డి, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, వైస్ చైర్మన్ అరుణ్ నాయక్, నాయకులు పర్వత్ రెడ్డి, తదితరులు ఓమేష్ ఆచుకి కోసం సహాయక చర్యలు చేస్తున్న వారికి సహాయ సహకారాలు అందించారు.



గాలింపు చర్యలు పరిశీలించిన జేసీ, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే..

మండల పరిధిలోని గుండాల రామలింగేశ్వర స్వామి ఆలయ కోనేరులో నీట మునిగిన గురుకుల విద్యార్థి ఓమేష్ కోసం జరుగుతున్న గాలింపు చర్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ దేవ సహాయం, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సందర్శించారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విజితా రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, చల్ల మధుసూదన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, జంగిలి ఆనంద్, నరసింహ ముదిరాజ్ ఉన్నారు



నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక ఏఈ శ్రీనివాస్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 132/33 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట 30నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మార్చాల, జకినాలపల్లి, వంగూర్, జాజాల, కాటన్ మిల్, శిరసనగండ్ల, కల్వకుర్తి, వెల్దండ 33/11 కెవి సబ్ స్టేషన్ల పరిధిలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి సంస్థ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ల పంపిణీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ నిరుపేద లైన మెరుగైన చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి, అనుకోకుండా జరిగే ప్రమాదాల గురైన వారికి సీఎం రిలీఫ్ అండ్ చెక్కు ఒక వరం లాంటిదని మరికల్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు మడ్డి ఇమాన్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన లక్ష్మ గౌడ్, కాకం జయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స చేయించుకోలేకపోవడంతో బాధపడుతున్న విషయం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన వెంటనే స్పందించి మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు కింద బాధితులను ఆదుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు క్రింద మెరుగైన చికిత్స నిమిత్తం కాకం లక్ష్మ గౌడ్‌కు రూ.52,500, కాకం జయమ్మకు రూ.15,500 చెక్కులను మంజూరు చేయించారని తెలిపారు ఈ చెక్కులను మడ్డి ఇమాన్ గౌడ్ బాధిత కుటుంబాలకు గురువారం అందజేశారు. ఆపదలో ఉన్న మాకు మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ చెక్కును అందజేసినందుకు మంత్రి జూపల్లి, యువ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్, గ్రామ నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాకి లక్ష్మణ్, సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు, నరేంద్ర చారి, ఎండి.నిరంజన్, సంఘం అధ్యక్షుడు కాకం జయమ్మ, పుట్ట రమేష్, మారేడు నారాయణ, రాచూరి ఎర్రయ్య, ఏడుపుల కృష్ణయ్య, పుట్ట కృష్ణయ్య, కాకి లింగం గౌడ్ పాల్గొన్నారు.

వారాంతపు సంత కరపత్రాలు విడుదల



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నేతాజీ చౌక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న వారాంతపు సంత వాల్ పోస్టర్లను మండల అధికారులు ఆవిష్కరించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఊరుకొండలో మార్చి 1న నూతనంగా నిర్వహిస్తున్న వారాంతపు సంత వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రామకోటి, మండల ఎంపీడీవో కృష్ణయ్య, మండల ఎంపీవో లక్ష్మణ్ నాయక్, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పంచాయత్ కార్యదర్శి రామస్వామి, పోలీసు అధికారులు వెంకోజి, ప్రశాంత్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఎండీ.ఆరిఫ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, పార్టీ సీనియర్ నాయకులు పాస్టర్ కృపయ్య, జంగయ్య, జగదీష్ గౌడు, మాదారం ప్రేమయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై 2కే రన్‌తో అవగాహన



నవతెలంగాణ-వనపర్తి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలో ఆర్థిక అక్షరస్యతపై ఎల్‌డీఎం ఆధ్వర్యంలో 2కె రన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం కౌశల్ కిషోర్, ఏఎల్‌డీఎం సాయి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితునికి..
20సంవత్సరాల కారాగార జైలు శిక్ష

• ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కోర్టులో పోక్సో కేసులో నరేష్‌పై నేర నిరూపణ అయినందున నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ.50వేల జరిమానా విధించడం జరిగిందని, బాధితురాలికి పరిహారంగా రూ. ఐదు లక్షలు ఇవ్వవలసిందిగా తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ యోగేష్ గౌతం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే.. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన మైనర్ బాలికను బండగొండ నరేష్ తండ్రి మారెప్ప(26) సంవత్సరాల వృత్తి ఆటో డ్రైవర్, దామరగిద్ద మండలం, పిడెంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి ముందే పెళ్లి అయ్యిందని అయిన ఇంటర్ చదువుతున్న నా పెద్ద కూతురుతో ప్రేమిస్తున్నానని, వెంట పడి వేధిస్తుంటే నా కూతురు నాతో తెలుపగా మా కుటుంబ సభ్యులము మా కూతురు జోలికి రావద్దని పలుమార్లు చెప్పినా కూతుర్ని నారాయణపేట లోని నా చెల్లెలు దగ్గర ఉంచగా అతను 19 మార్చి 2021న మధ్యాహ్న సమయంలో నా కూతురికి మాయమాటలు చెప్పి ఎత్తుకెళ్లి ముంబయిలో శారీరకంగా అనుభవించిన నరేష్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని 30 మార్చి 2021 నారాయణపేట పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్సై చంద్రమోహన్ కు ఫిర్యాదు చేసినామని అన్నారు. అప్పటి సీఐ శ్రీకాంత్ రెడ్డి కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జీషీట్ నమోదు చేయడం జరిగిందని ప్రస్తుత సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, కోర్టు పిసి విజయ్ కుమార్, హోంగార్డ్ మీర్జా బేగ్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తుని పై నేరము నిరూపణ అయినందున 27 ఫిబ్రవరి 2025 న పేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిందితుని పై నేర నిరూపణ అయినందున ఆయనకు 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ, బాధితురాలికి ఐదు లక్షల రూపాయల పరిహారం ఇవ్వవలసిందిగా తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను, అమ్మాయిలను వేధించిన, హింసించిన చట్ట ప్రకారం శిక్షించబడతారని హెచ్చరించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన





నవతెలంగాణ - మక్తల్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో బాగంగా గురువారం మండల సమైక్య భవనంలో ఆర్థిక అక్షరాస్యత విమెన్ ప్రోసపోరిటీ అను నినాదం తో మహిళలకు' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీఎం విజయ్ కుమార్ మాట్లా డుతూ మహిళా అభివృద్ధిలో పొదుపు పాత్ర , ఇన్సూరెన్స్, సైబర్ నేరాలు ఏ విదంగా ఉం టా యో, వాటిబారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న విషయాలపై తగు ఉదా హరణాలతో వివరించారు. అదేవిధంగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుంచి లీగల్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ పిల్లల పట్ల క్రూరంగా వ్యవహరించిన వాళ్లకు చట్టపరమైన చర్యలు ఉంటాయని, 1098పై వివరించారు. అనంతరం మహిళలు అందరూ మహిళల ఆర్థిక అక్షరాశ్యత " పొదుపు చేసే మహిళా సాదిస్తుంది ఘనత' అను నినాదాలు చేసుకుంటూ స్తానీక అంబేద్కర్ చౌక వరుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ , శ్రీమతి కవిత ఎస్బీఐ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, టీజీబీ బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వరావ్ , సీఎఫ్ఎల్ మక్తల్, పాల్గొన్నారు .

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పగిడిమారి గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో విడ్స్ కౌన్సిలర్ చాంద్ సుల్తానా, స్థానిక పంచాయతీ కార్యదర్శి ఆసిఫా, సీసీ సుమతి , ఆశాకార్యకర్తలు , ఓ ఎమ్ ఐ ఎఫ్ వర్కర్స్ సుకన్య జ్యోతి తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ ఆశయాలను కొనసాగిస్తాం

నవ తెలంగాణ - ఊట్కూర్



భరతమాత ముద్దుబిడ్డ ఆజాద్ చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగి స్తామని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆజాద్ చంద్రశేఖర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ భారత మాత విముక్తికై బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో పోరాడి తన ప్రాణాలను అర్పిం చిన మహోన్నత వ్యక్తి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు.బ్రిటిష్ వాణి చేత ప్రా ణాలు పోయడం కన్నా తాను ప్రాణాలను అర్పించుకున్నారన్నారు. అలాంటి యోధుడునీ స్మరించుకోవడం అంటే చాలా గొప్ప విషయం అని, అందుకే యువతరం అంత స్వచ్ఛమైన దేశభక్తిని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఎల్లప్ప, బీ. నరసింహ, తిరు పతి, గోవింద్, ఆశప్ప, అంజప్ప, అనిల్, తమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి పోరాడిన యోధుడు అజాద్ అని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలేత్తకుండా చూడాలి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో మిషన్ భగీరథ బడ్జెట్ పన్నుల వసూలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిషన్ భగీరథ గురించి మాట్లాడుతూ గ్రామ గ్రామాన మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అవుతున్నాయని, వచ్చే వేసవిలో కూడా అలాగే సరఫరా చేయాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తెలుపాలని అధికారులను ఆదేశించారు. వేసవి యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా నారా యణపేట, మక్తల్, కోస్గి, మద్దూరు మున్సిపాలిటీ కమిషనర్లను ఆయా మున్సిపాలిటీలలో తాగునీటి సరఫరాపై పూర్తి వివ రాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బడ్జెట్ పై పన్నుల వసూళ్లపై మాట్లాడారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈ. ఈ.మిషన్ భగీరథ గ్రిడ్ పి.వెంకటరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు మిషన్ భగీరథ అధికారులు ఏ.ఈ.డీ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ - నారాయణపేట

రంజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ఛాంబర్ లో గురువారం అధికారులతో సమావేశమై రంజాన్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు, లోటు పాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్త కుండా క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పుర మాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేప ట్టాలని, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ డీ.ఈ. కి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సర ఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్లకు సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు పోతామని తెలిపారు. పోలీస్, విద్యుత్, డీఎంహెచ్ఓ, ఆర్డీవో, సివిల్ సప్లై, మున్సిపల్ కమీషనర్లు తదితర శాఖలు వారు సమిష్టి కృషి చేయాలన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ రెవిన్యూ సంబందించిన అన్ని ఏర్పాట్లు చేస్తా మన్నారు.మున్సిపల్ కమీషనర్లు రంజాన్ పండుగ రోజు శ్యామనాలు తాగునీరు తదితర ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ రంజాన్ హెూలీ, ఉగాది పండుగలకు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. రంజాన్ పండుగ రోజు ఈద్గా లో దాదాపు పది వేల మంది ప్రార్థనలో హాజరు అవు తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ శాలం, డీఎస్పీ ఎన్.లింగయ్య ఆర్.డీ.ఓ రాంచందర్, మైనారిటీ అధికారి ఎం.ఎ రషీద్, డీఆర్డీఓ మొగులప్ప, విద్యుత్ శాఖ డీ.ఈ జితేందర్ నాథ్, మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు అమీరుద్దీన్ అడ్వకేట్, అబ్దుల్ ఖాదర్, రఫీక్ చంద్, మొహమ్మద్ తాకి తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్రంలో నూతన విద్యావిధానాన్ని అమలు చేయరాదు

• ఎస్ఎఫ్ఐ రాష్ట్రసహాయ కార్యదర్శి డీ.కిరణ్



నవతెలంగాణ - నారాయణపేట

వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నూతన విద్యావిధానాన్ని రాష్ట్రంలో అమలు చేయరాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డీ.కిరణ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 3వ మహాసభలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డీ. కిరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయిం బర్స్ మెంట్ బకాయిల విడుదల, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు, ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహి స్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మిం చాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియం త్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరా టాలు నిర్వహించామని అన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కే జీ బీ వీ లు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథ మిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్య లపై రాజీలేని పోరాటాలు చేశామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్ర తలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందని, విద్యార్థులను బోర్డు, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చా గోష్టులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. త్యాగాల గడ్డపై 3వ జిల్లా మహాసభలు చారిత్రాత్మ భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఎస్ ఎఫ్ ఐ జెండాను ఆవిష్కరించారు. హాసభల జయప్రదం కై విద్యారంగ శ్రేయో భిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు మహేందర్, నరసింహ, కాశీ, నయీమ్, రమేష్, శ్రావణి, కవిత, భాను ప్రసాద్ పవన్ కుమార్, అశోక్ తోపాటు ప్రతినిధులుగా 60 మంది హాజరయ్యారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని బ్రైట్ స్టార్స్ గ్రామర్ పాఠశాలలో గురువారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా అంశారా , డీ ఈ ఓ గా హసన్ , ఎం ఈ ఓ గా రాయం , ప్రిన్సిపాల్‌గా అయేషా, వైస్ ప్రిన్సిపాల్ గా ఉమర్, డైరెక్టర్ రూమా నా సైన్స్ టీచర్‌గా అక్స అదిబా, సోషల్ టీచర్ గా అర్మాన్, హిందీ టీచర్ గా మొహ మ్మద్ నోమాన్ సుమయ్య , అరబిక్ టీచర్‌గా హదీయ హీబా వ్యవహరిం చారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి పాఠశాల కరెస్పాండంట్ మౌలానా బిలాల్ ఉర్ రహ్మాన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఖమర్ జహాన్ , ఉపాధ్యాయులు షఫీ ఉర్ రహ మాన్, మొహమ్మద్ షుజా ఉద్దీన్, రహ్మత్ బీ హఫీజా బేగం బషీరు బేగం శిరీన్ శారద, సల్మా తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో గురు వారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదిలో విద్యార్థులకు విద్యాబోధనలు చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా అ బ్దుల్ సలీం, ఉపాధ్యాయులుగా మీర్ ఇలాయతుల్లా, జరీనా బేగం, జహు రుద్దీన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు డిమాండ్..



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజురోజుకు కూలీల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తుంది. మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో కొన్ని గ్రామాలలో ఉపాధి పనులు ప్రారంభమై కూలీలు పనిచేస్తుండగా మరికొన్ని గ్రామాలలో ఉపాధి పనులు నత్తనడక కొనసాగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పని చేసే ప్రతి కూలీకి రోజుకు దాదాపు రూ. 250 నుంచి రూ. 290 రూపాయలు వచ్చే అవకాశం లేకపోలేదని అధికారులు అంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నియంత్రించి కూలీలకు వంద రోజులు పనులు కల్పించాలని ఉద్దేశంతో వామపక్షాల సూచనలు మేరకు.. అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. అప్పటినుంచి ఇప్పటివరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్న దాదాపు గత 9 సంవత్సరాల నుంచి ఉపాధి పనుల్లో మార్పులు చోటుచేసుకు ంటున్నాయని ఆరోపణలు లేకపోలేదు. అధికారులు ప్రణాళికల ప్రకారం.. ఉపాధి పనులు కల్పిస్తున్నారు. 2024 2025 సంవత్సరంలో దాదాపు యాక్టివ్ జాబ్ కార్డులు 5397 ఉన్నట్లు అందులో 8699 కూలీలు పని చేస్తున్నట్లు సమాచారం. మరోపక్క కూలీల సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది పేర్కొంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత భూమిలేని వారికి ఇందరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ప్రతి సంవత్సరం రూ.12 వేల ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని చెప్పడంతో.. మరోపక్క ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారిని గుర్తించడం జరుగు తుందని తెలపడంతో జాబ్ కార్డు కలిగివున్న నిరుపేదలంతా ఉపాధి హామీ పనులకు చేయడానికి మొ గ్గు చూపి అవకాశం లేకపోలేదని మండలంలో చర్చ జరుగుతోంది. వీటికి అనుగుణంగా పనులు కల్పించే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఏదిఏమైనా 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి కూలీల సంఖ్య పెరిగి నిరుపేదలకు ఎక్కువ శాతం ఉపాధి కలుగుతుందని చెప్పవచ్చు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణ, కోస్గి పరిసర ప్రాంతాల ప్రజలకు తెలియజేయునది శుక్రవారం 28 ఫిబ్రవరి 2025న ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డైల్ యువర్ డీఎం కార్యక్రమము నిర్వహించనున్నట్లు డీఎం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశమును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ప్రయాణికులు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 73 82 82 62 93 కు ఫోన్ చేసి సమస్యలపై సలహాలు, సూచనలను తెలియజేయాలని కోరారు.

'విద్యార్థులు ..
ఉన్నత శిఖరాలను అధిరోహించాలి'



నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హసి దే హింద్ ఉర్దూ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని చిన్న పొర్ల జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మొహమ్మద్ హుస్సేన్ హసిదే హింద్ నారాయణపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరఫునుంచి పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలకు ఉపయో గకరంగా ఉంటుందని ఉద్దేశంతో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లను పంపిణీ చేశామని అన్నారు . విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి ఉన్నత చదువులకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల సర్వే చేసిన అధికారులు



నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా మండలంలోని పెద్దపొర్ల గ్రామ శివారులలో తహసీల్దార్ చింతా రవి ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించి పరిశీలించారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు సిబ్బంది ఎస్ఐ కృష్ణంరాజు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిల్‌గుర్తిలో మెగా రక్తదాన శిబిరం



నవ తెలంగాణ - ఊట్కూర్

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని నిల్‌గుర్తి గ్రామంలో గురువారం వివేక యూత్ ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాల వద్ద మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణంరాజుతో పాటు పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివేక యూత్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనుల లక్ష్యాలు, లేబర్ టర్న్‌ఔట్, మెటీరియల్ కంపోనెంట్ తదితర వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలానికి ఉపాధిహామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామాల వారీగా ప్రతిరోజు పర్యవేక్షిస్తూ మంజూరు చేసిన ఉపాధిహామీ పనులు త్వరితగతిన సకాలంలో పూర్తయ్యేలా మండల స్థాయి అధికారులు చొరవ చూపాలని తెలిపారు.లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉన్న, మెటీరియల్ కంపోనెంట్ అధికంగా కలిగిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ పనులను వేగంగా పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకుని, సమయానుసారం పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఇతర అధికారులు సమన్వయంతో పనిచేసి ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని,కూలీలకు ఎప్పటికప్పుడు వంద శాతం చెల్లింపులు జరగాలన్నారు. బిల్లు జెనరేషన్, మెజర్‌మెంట్ బుక్ రికార్డింగ్, ఎఫ్.టీ.ఓ ప్రక్రియలు అన్ని స్పష్టంగా ఉండాలనన్నారు.ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని, పనుల అమలు తీరును స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. పనుల పురోగతి తగిన స్థాయిలో లేకుంటే సంబం ధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీఓలు, ఏపీఎం లు, ఈ.సీలు పాల్గొన్నారు.

మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

- ఎస్పీ టీ.శ్రీనివాస్‌రావు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల పై జరిగే లైంగిక వేదింపులకు అడ్డుకట్ట వేసేందుకు పని చేస్తున్న జోగుళాంబ గద్వాల్ పోలీస్ షీ టీమ్ జనవరి నెలకు గాను ఉత్తమ పనితీరును కనబరచి మల్టీ జోన్ -11 జిల్లాలలో మొదటి స్థానంలో నిలిచిందని ఎస్పీ టీ. శ్రీనివాసరావు తెలిపారు. పోలీస్ శాఖ మహి ళల భద్రతకు తోలి ప్రాధాన్యతను ఇస్తూ వారికి వ్యతిరేకంగా జరిగే నేరాలపై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు మహిళలకు వారి హక్కులు, చట్టాల పై అవగహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈవ్‌టీజింగ్‌కు అడ్డు కట్ట వేసేందుకు షీ టీమ్ బృందాల ద్వారా నిఘా వేసి నింది తులను పట్టుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా జిల్లా లో షీ టీమ్ బృందం గత జనవరి నెలలో 14 ఫిర్యాదులు స్వీకరించి ఈవ్ టీజింగ్ కు పాల్పడిన 13 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని ఎఫ్ఐఆర్ కేసు ,13 పెట్టి కేసులు నమోదు చేపించి జిల్లాలో గుర్తించిన హాట్ స్పాట్స్‌ను తరచు సందర్శించడం ద్వారా మల్టీ జోన్-11 లోని 13 జిల్లాలలో జోగుళాంబ గద్వాల్ పోలీస్ షీ టీమ్ ఉత్తమ పనితీరును ప్రదర్శించి మొదటి స్థానం లో నిలవడం అభినందనీయం అని అన్నారు. జిల్లాలో మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే నిర్భయంగా పోలీస్ షీ టీమ్ ను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని, మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడి యోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా లో ఎవరైనా వేధింపులకు గురైన షీ టీమ్‌ను నేరుగా సంప్రదించలేని వారు "8712670312" ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పూటకో మాట మార్చడం తగదు


- బండారి సునంద్



నవతెలంగాణ - గట్టు

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పూటకో మాట మార్చడం తగదని బండారి సునంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే సొంత లాభం కోసం పార్టీలు మారడం సాధారణమైపోయిందని అన్నారు. గత ఎనిమిది నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలకు మీరు హాజరు కాలేదా కాంగ్రెస్‌లో జరిగే ప్రతిసభకు సమావేశాలకు హాజరు కావడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇంకెన్నాళ్లు ప్రజలను నమ్మిస్తారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని చూసి ఓటేయలేదని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభివృద్ధిని చూసి గద్వాల నడిగడ్డ ప్రజలు మీకు ఓట్లు వేసి గెలిపించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఓట్లేసిన ప్రజలను నమ్మిస్తున్న విషయాన్ని గద్వాల ప్రజలు గమనిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయింపుల కేసు తుది దశ చేరుకున్న తరుణంలో మీలో భయం పుట్టుకొచ్చిందని, కచ్చి తంగా ఉపఎన్నిక వస్తుందని అన్నారు. గద్వాల ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని జోష్యం చెప్పారు. పార్టీ మారిన ఎంఎల్‌ఏలకు మళ్లీ బీ ఆర్ఎస్‌లో జాయిన్ చేసుకొనే ప్రసక్తే లేదని కేసీఆర్, కేటీఆర్ ఇటీవల చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 10 నియోజక వర్గాలలో మళ్లీ ఉప ఎన్నికలు రావడం ఖాయం అని అన్నారు. పార్టీ మారిన ఎంఎల్‌ఏను పార్టీ సభ్యత్వం, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, రవీందర్లు పాల్గొన్నారు.

రూ. 15,116ల అందజేత



నవతెలంగాణ - గట్టు

మండలం చాగదోన గ్రామంలో వెలసిన రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి సన్నిధిలో చాగదోన గ్రామానికి చెందిన చిన్నారి బాలికల కోరిక మేరకు.. కోలాటం నిర్వహించారు. అందుకుగాను కోలాటం ప్రోగ్రాం నిర్వహించుటకు డీజేకు మ్యాట్‌కు చిన్నారులను ప్రోత్సహించేందుకు తనవంతుగా రూ.15116ల నగదును మాజీ ఉపసర్పంచ్ జే వీరేష్ అంద జేశారు. ప్రతి సంవత్సరం మన గ్రామంలో జరిగే రేణుక ఎల్లమ్మ జాత రకు ఇతర సాంస్కృతిక కార్యక్ర మాలకు కళాకారులకు తనవంతు ఆర్థిక సాయం చేస్తానని ఆయన తెలిపారు.చిన్నారులను ప్రోత్స హించినందుకు మాజీ ఉపసర్పంచ్ వీరేష్‌ని కోలాటం మాస్టర్ శివకుమార్ శాలువాలతో సన్మా నించి అభినందించారు. చిన్నారులకు చాలా చక్కగా కోలాటం నేర్పించి ప్రదర్శన చేసినందుకు దేవా లయ కమిటీ సభ్యులు శివప్ప , ఈ తిరుమల గౌడ్, గురన్న, పెద్ద బసవరాజు,వరుగు వెంకటన్న ,సునందు, గ్రామ పెద్దలు కోలాటం మాస్టర్ శివకుమార్ ని శాలువాతో సన్మానించి అభినందించారు.

అన్నదానం

పెద్దకొత్తపల్లి : మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని పెద్ద కారుపాముల గ్రామంలో గురువారం గంగాలమ్మ గుడి దగ్గర అన్నదా కార్యక్రమాన్ని పెద్ద కొత్తపల్లి సింగల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు యాదవ్, మాజీ సర్పం చులు పరమాల శ్రీనివాస్ రెడ్డి, దొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిం చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొం డమ్మ గోవిందు, నాగపురి రామ చందర్, గంగపుత్ర గంగపుత్ర యువజన సం ఘం అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు రాములు, కార్యదర్శి నిరంజన్ సజపురం రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పొలం పాస్‌బుక్, ప్లాట్ల డాక్యుమెంట్స్ మిస్సింగ్

నవ తెలంగాణ - ఇటిక్యాల

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం మాదోడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆర్టీసీ ప్రయాణంలో తమ పొలం పాస్ బుక్ తో పాటు ఐదు ప్లాట్లకి సంబంధించిన డాక్యుమెంట్లు పోగొట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే రాజోలి మండలం మాన్దొడ్డి గ్రామానికి చెందిన తిరుమలేష్ తండ్రి సుంకన్న ఆయన అత్త మామ ఊరు ఆర్.గార్లపాడు నుంచి బయలుదేరిన సమయంలో పొలం పాస్ బుక్కు, ఐదు ప్లాట్ లకు సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకొని పల్లెపాడు, గద్వాల మీదుగా ఎరవెల్లి చౌరస్తా వెళ్లాల్సిన తిరుమలేష్ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎర్రవల్లి చౌరస్తాలో బస్సు దిగే సమయంలో ఆయన దగ్గరున్న పాస్ పుస్తకంతో పాటు డాక్యుమెంట్స్ మార్గమధ్యలో పోయినట్లు తెలిపారు. పట్టా పాస్ బుక్ నెంబర్ T0 2100040375, ప్లాట్ లకు సంబంధించిన డాక్యుమెంట్స్ నెంబర్స్ 507/19, 3974/2017, 6862/ 2019, 244/2023, 861/ 2022 నంబర్స్ గల ఒరిజినల్ డాక్యుమెంట్స్‌ను వెతికిన దొరకకపోవడంతో కోదండపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ తిరుమలేష్ కి సంబంధించిన పాస్ బుక్, డాక్యుమెంట్స్ సమాచారాన్ని సేకరించి తిరుమలేష్ కుటుంబంకు అండగా నిలువాలని కోరారు.

ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు..

- కలెక్టర్ బీ.ఎం. సంతోష్

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంపొందిస్తూ, రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డీ.ఓ.సీ. వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహి ంచారు. మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాకు రానున్న నేపథ్యంలో ఉద్యోగ మేళా, రుణ మేళా స్టాల్స్ ఏర్పాట్లపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అధికారులు, బ్యాంకర్లు సమన్వ యంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చే యాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో విద్యా, గృహ రుణాల మంజూరు తక్కువగా ఉండటంతో, వీటిని గణనీయంగా పెంచేలా బ్యాంకర్లు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రుణ పంపిణీ లో నిర్దేశి ంచిన లక్ష్యాలను సాధించేందుకు రుణాలను త్వరగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదే శించారు. మార్చి 2న ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాకు రానుండగా, వనపర్తిలో ఉద్యోగ మేళా,రుణ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి1న ఉద్యోగ మేళా నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేళాకు జిల్లా నుంచి ఎక్కువ మంది యువకులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ,మండల స్థాయిలో సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రుణ మేళా కోసం బ్యాంకర్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, రుణ మంజూరు లక్ష్యాలు, ఇప్పటి వరకు మంజూరైన రూ.200 కోట్ల రుణాల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మంజూరైన రుణాలపై పూర్తిస్థాయి నివేదిక రూపొందించి, ఈ సాయంత్రం లోపు సమర్పించాలని సూచించారు. రుణ మేళా, ఉద్యోగ మేళా కోసం ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేయనున్నామని, ముఖ్యమంత్రి వీటిని సందర్శించి లబ్ధి దారులకు స్వయంగా చెక్కులను, ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. అన ంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పోటెన్షియల్ లింకిడ్ క్రెడిట్ ప్లాన్ బుక్ విడుదల చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా మొత్తం రుణ సామర్థ్యం ?57,43,98.43 లక్షలుగా అంచనా వేయబడిందని తెలిపారు. వ్యవసాయం కోసం రూ. 2,99,856.66 లక్షలు,దీర్ఘకాలిక పెట్టు బడులు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.1,94,657.34 లక్షలు కేటాయించగా, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.6,06,000 లక్షలు అంచనా వేశారని, ఇతర ప్రాధా న్యతా రంగాలకు రూ.19,284.43 లక్షలుగా రుణ సామ ర్థ్యాన్ని నిర్ణయించారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఎల్ డీ ఎం అయ్యపురెడ్డి, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, జీ.ఎం ఇండస్ట్రీస్ రామలింగేశ్వర్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, చేనేత సహాయ సంచాలకులు గోవిందయ్యా, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖలసంబంధితఅధికారులు,బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

నేటినుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాబ గద్వాల

జిల్లాలో శుక్రవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు భూమిపూజ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతి మండలానికి ఎంపికైన గ్రామంలలో ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియను వేగవ ంతం చేసేందుకు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 8 వరకు భూమి పూజ వారోత్సవం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటో ందని పేర్కొన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు భూమి కేటాయింపును మరింత త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. లబ్ధిదారులకు సూచిస్తూ ప్రతి మండలానికి ఎంపిక చేసిన గ్రామంలో, మీకు కేటాయించిన స్థలాన్ని గుర్తిం చి, ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలాన్నారు. ఇందిరమ్మ లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలకు అవగాహన కల్పించడంతో పాటు ఆయా భూముల్లో మార్కౌట్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు సమన్వయం చేసుకుని సంబంధిత కార్యదర్శులతో మార్కౌట్ చేయించాలని, హౌసింగ్ శాఖ అధికారులు ప్రదేశాల ఫోటోలు తీసి యాప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఫిబ్రవరి 28న గద్వాల మండలంలోని నల్లదేవునిపల్లి గ్రా మంలో, ఎర్రవెల్లి మండలంలోని బట్లదిన్నె గ్రామ ంలో మార్కౌట్లు నిర్వహిం చనున్నామని పేర్కొ న్నారు. మార్చి 1న ధరూర్ మండలంలోని అల్వ ల్పాడు, ఇటిక్యాల్ మండలంలోని గోపాలదిన్నె గ్రా మాల్లో, మార్చి 2న కే.టీ.దొడ్డి మండలంలోని ఉమి తాయల, మానోపాడ్ మండలంలోని చంద్ర శేఖర్‌నగర్ గ్రామాల్లో కార్యక్రమాన్ని కొనసాగిస్తారని, మార్చి 3న గట్టు మండలంలోని అం ͑గిద్ద, మార్చి 5న ఐజా మండలంలోని కుత్కా నూర్ గ్రామాల్లో, మార్చి 6న మల్దకల్ మండలంలోని నాగర్‌దొడ్డి, ఆలంపూర్ మండలంలోని గుంధిమల్ల గ్రామాల్లో మార్కౌట్లు చేపట్టనున్నారు. మార్చి 7న వడ్డేపల్లి మండలంలోని కొయిల్దిన్నె, మార్చి 8న రాజోలి మండలంలోని తుర్పుగర్లపాడు, ఉండవెల్లి మండ లంలోని బస్వాపూర్ గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. లబ్ధిదారులు, సంబంధిత అధికా రులు, ప్రజా ప్రతినిధులు అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే నియోజకవర్గ పరువు తీశారు..?

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగర్ దొడ్డి వెంకట్రాములు





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నియోజకవర్గ పరువు తీశారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్వీ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆడుతున్న నాటకంలో భాగమే, నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే వార్త అన్నారు. జూన్ 26న గద్వాల నియోజకవర్గ టీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం బహిరంగం. నేటికీ టీఆర్ఎస్ లోనే ఉన్నానని ప్రకటించటం సిగ్గు చేటని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కార్య కర్తల, నాయకుల బాగుకోసమే కాంగ్రెస్ లో చేరు తున్నానని బహిరంగ ప్రకటన చేసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ కండువా కప్పుకుని అదికూడా దేవుని కండువా అంటూ చెప్పటం అంతకంటే దారుణం నయవంచన మరొకటి లేదన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జమ్ములమ్మ ఆలయ కమిటీ చైర్మన్లను కాంగ్రెస్లో ఉండి తెచ్చు కున్నావా? లేక బీఆర్ఎస్ లో ఉండి తెచ్చు కున్నావా ? ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. మంత్రులను జిల్లాల్లో రప్పించి ర్యాలంపాడు, నెట్టెంపాడు ప్రాజెక్టులకు రప్పించి బహిరంగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మాట్లాడిన తీరును ప్రజలకు గుర్తుండే ఉంటుందని, అయినా ఇంకా బీఆర్ఎస్ లోనే ఉన్నారని ప్రకటించటం తన ఫోటోలను కాంగ్రెస్ వాళ్ల వాడుకుంటున్నారని, దానిపైన చర్య తీసుకోమని గద్వాల పోలీస్ స్టేషన్లో ఫిబ్రవరి 11న ఎఫ్ఐఆర్ చేయించి ఇప్పటి వరకు దాచిపెట్టి విధి లేని పరిస్థితిలో ఉప ఎన్నికల భయంతో నేను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని ప్రకటించటం ఇంతకంటే రాజకీయ దివాలా కోరుతనం మరొకటి ఉండదని అన్నారు. కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్‌ను చంపడానికి, టీఆర్ఎస్ లోనే ఉన్నారని చెప్పి బీఆర్ఎస్‌ని చంపడానికి సిద్ధమైన నీకు రాజకీయ సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉప ఎన్నికలు ఎదుర్కోలేని కాంగ్రెస్ పార్టీలో చేరిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో టెక్నికల్ విషయాలను అడ్డం పెట్టుకొని కోర్టు కేసులను, పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తుంగలో తొక్కాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. దమ్ముంటే ఉప ఎన్నికలకు ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని కాంగ్రెస్‌లో చేరి, మళ్లీ బీఆర్ఎస్ పార్టీని ఎత్తుకోవడం మీ రాజకీయ సమాధిని నీవే నిర్మించుకుంటున్నావని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇకనైనా కుటిల రాజకీయాలు, నీచమైన రాజకీయ ఎత్తుగడలను విరమించుకొని, విలువలు కలిగిన రాజకీయాలు చేయాలని, ఊసరవెల్లి ని తలపించే విధంగా రాజకీయరంగులు మారుస్తూ నాటకాలను కట్టిపెట్టి గద్వాల ప్రజల ప్రాంతా అభివృద్ధి పైన దృష్టి సారించాలని హితవు పలికారు.

నేడు నూతన ప్రార్థన మందిరం ప్రతిష్టారాదన మహోత్సవం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాలలో జిల్లా కేంద్రంలో శుక్రవారం (28వ తేదీన) జరిగే నూతన బైబిల్ మిషన్ గద్వాల్ ప్రార్థన మందిర ప్రతిష్టారాదన మహోత్సవం కార్యక్రమం ఉన్నందువలన రెండు తెలుగు రాష్ట్రాల దైవ సేవకులకు ప్రజలు ఉమ్మడి జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రార్థన మందిర ప్రతిష్టా రాదన మహిూత్సవమును విజయవంతం చేయవ లసిందిగా పత్రిక ముఖంగా తెలిపారు. ఈ ప్రార్థన మందిర ప్రతిష్టఆరాధన మహోత్సవంకు ఆహ్వానిం చువారు రెవ. బీ. అద్భుత కుమార్ ప్రెసిడెంట్ బైబిల్ మిషన్ గుత్తి ప్రార్థనశాల, బీ మణి కుమారి కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా రెవ. ఎస్ శ్యాముల్ భూషణం , బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ గన్నవరం రెవ. జి చంద్ర నాయక్ , బైబిల్ మిషన్ సెక్రటరీ గన్నవరం రెవ. ఎస్ సంజీవం , బైబిల్ మిష న్ జాయింట్ సెక్రెటరీ గన్నవరం డాక్టర్ టీ యేసు రాజు, ఫౌండర్ ప్రిన్స్ ఆఫ్ పిఎస్ మినిస్ట్రీస్ హైదరాబాద్ తదితరులు ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు దైవ సేవకులు ప్రజలు పాస్టర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నూతన ప్రార్థన ప్రతిష్ఠ ఆరాధన మహోత్సవమును విజయవంతం చేయా లని ఆహ్వానం పలికారు.

పార్టీ ఫిరాయింపుతో..

అనర్హత వేటు భయంతో ఎమ్మెల్యే "హైడ్రామా'..!

- నడిగడ్డ అక్కుల పోరాటసమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఓటు వేసి గెలిపించిన ప్రజలను అభివృద్ధి పేరుతో అనేక రకాలుగా మోసం చేస్తున్నారని గద్వాల నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపుతో హైడ్రామా చేస్తున్నారని మీరు ఏ పార్టీలో ఉన్నారో బహిరంగంగా మీడియా ముందు ప్రజలకు తెలుపాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ గద్వాల జిల్లా ప్రతిష్ఠను, రాష్ట్ర వ్యాప్తంగా భంగపరిచి, గంగపాలు చేసేలా స్థానిక ఎమ్మెల్యే హైడ్రామా రాజకీయాలు చేస్తున్నారని, సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు అనర్హత వేటు పడుతుందన్న భయంతోనే రాజకీయ డ్రామాలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరలేదని చెప్తూ బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని, కావాలని దురుద్దేశంతో నా ఫోటోలను కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలో వేస్తున్నారని, ఈ నెల 11వ తేదీన గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటే నేను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని మీడియా ముందు ఎందుకు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నట్లయితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన "దీక్ష దివస్" కార్యక్రమానికి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలకు ఎందుకు హాజరు కాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే హైడ్రామాలను గుర్తించాలని, జిల్లాలో బహుజన నాయకత్వం ఎదగనీ యకుండా ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నారని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే నిజంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడో లేదో ప్రకటన ఇవ్వాలని తెలిపారు. ఈ నెల 11న గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్లో స్వయంగా నా అనుమతి లేకుండా ఫ్లెక్సీలో నా ఫోటోలను వేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంతకం చేయకుండానే ఫిర్యాదు చేసిన ఘటన వెనుక అంతర్యమేమిటో అర్థం కావడం లేదని. పార్టీలతో పాటు జిల్లా ప్రజలు కూడా ఇలాంటి వ్యక్తులపై ఆలోచన చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కాం గ్రెస్ పార్టీలో చేరాడా లేదా బహిరంగంగా ప్రజలకు చెప్పాలని, ఒక జేబులో బీఆర్ఎస్ పార్టీ కండువా, మరొక జేబులో కాంగ్రెస్ కండువా పెట్టుకుని తిరుగు తున్నాడని ఎద్దేవా చేశారు. అవకాశం వచ్చినప్పుడు రెండింటిలో ఏదైనా వాడుకో వచ్చని అన్నారు. గద్వాల స్థానిక ఎమ్మెల్యే మీ పార్టీలో చేరన ట్లయితే మా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని, గద్వాల నియోజకవర్గంలో బంగ్లా బండ్ల లకువ్యతిరేకంగా పనిచేస్తున్నామని చెప్పిన టువంటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక బీసీలకు టికెట్ ఇస్తే గెలుస్తారని తెలిసి, స్థానికేతరులకు టికెట్ ఇచ్చి బహుజన వాదాన్ని మంట గలిపిన ద్రోహి తెలంగాణ ముఖ్యమంత్రి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్వాల నియోజకవర్గంలో తన అనుమతి లేకుండా ఎవరూ ఫ్లెక్సీలు వేశారో, వేసినా వ్యక్తులు ఎవరో ఏ పార్టీ వాళ్ల వేశారో, వాళ్ల నిజంగా కాంగ్రెస్ కార్యకర్తల కాదా అనే విషయాన్ని పూర్తి వివరాలు తెలియకుండా ఎమ్మెల్యే సంతకం లేకుండానే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయంపై సమాధానం చెప్పాలన్నారు. అభివృద్ధి కోసం, పార్టీలో చేరా నని గ్రామాల్లో ఉన్న ప్రజలను కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తూ, ఇంకో నాయ కత్వాన్ని ఎదగనీయకుండా చేస్తూ సుప్రీంకోర్టులో వేసిన బీఆర్ఎస్ ఫిరా యింపుతో వేసిన కేసును ఎదురుకోలేక ఉప ఎన్నికలు వస్తే వాటిని ఎదుర్కో లేమనే భావనతో ఆడుతున్న నాటకమే గద్వాల ఎమ్మెల్యే హై డ్రామా రాజకీ యం తప్పా వేరే ఏమి కాదన్నారు. ఉప ఎన్ని కలు ఎదుర్కోవడానికి సిద్ధం ͑డాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ఎన్నికల భయంతోనే రాష్ట్రవ్యాప్తంగా ఆడుతున్న నాటకంలో భాగంగా ఈ ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, గద్వా ల పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, మల్దకల్, గట్టు, ధరూర్ మండల అధ్య క్షులు బి.విష్ణు, బలరాం నా యుడు, నెట్టెంపాడు గోవి ందు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్‌రాజ్, అడ వి ఆంజనే యులు, మల్ద కల్, మీసా లక్ష్మన్న, కె.పి. రామ కృష్ణ, వెంక టేష్, లక్ష్మన్న, సర్వేష్ పాల్గొన్నారు.